# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 03-01-2026** **సమయం : 1.20 గంటలు**

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టులో ఈరోజు పర్యటిస్తున్నారు.**
2. **తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి తెలుగు మహాసభలు దోహదపడతాయని శాసన సభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.**
3. **వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్యఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ అన్నారు.**
4. **నిర్దేశిత సమయానికి రాజధాని అమరావతి ప్రాంతంలో నిర్మాణాలు పూర్తి చేయాలని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి. నారాయణ అధికారులను ఆదేశించారు.**
5. **విజయవాడలో 36వ విజయవాడ పుస్తక మహోత్సవం జరుగుతోంది.**

==========================

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టులో ఈరోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా కొండగట్టు ఆంజనేయస్వామి వారిని ఉప ముఖ్యమంత్రి దర్శించుకున్నారు. కొండగట్టులో తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసిన 35 కోట్ల 19 లక్షల రూపాయల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ..

వాయిస్.. 29 సెకన్లు

---------------------------

తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి తెలుగు మహాసభలు దోహదపడతాయని శాసన సభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా కేంద్రంలో 3వ ప్రపంచ తెలుగు మహాసభలను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కలిసి ఈరోజు ప్రారంభించారు. పాఠశాలలు, కళాశాలల్లో తెలుగు భాష, సంప్రదాయాలు గురించి మాట్లాడాలని, తెలుగు భాషకు ఉన్న పూర్వవైభవం తీసుకురావడానికి తెలుగు మహా సభలు దోహదపడతాయని ఈ సందర్భంగా శాసన సభ సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలియజేస్తూ..

వాయిస్ 30 సెకన్లు

---

మహిళలను విద్యావంతులుగా చేసేందుకు సమాజ కట్టుబాట్లను కాదని సాహసాన్ని చేసి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే పేరు పొందారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. ఆమె జయంతి సందర్భంగా సామాజిక మధ్యమం ఎక్స్ వేదికగా ఆయన ఈరోజు నివాళులర్పించారు. మహిళలను విద్యావంతులుగా చేయడమే కాకుండా పురుషులకన్నా మిన్నగా అవకాశాలను సద్వినియోగం చేసుకొనేలా తీర్చిదిద్దరాని పేర్కొన్నారు. కాగా తిరుపతిలో పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ.. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తి సావిత్రి బాయ్ పులే అని కొనియాడారు.

---

వైద్య విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి, ఆత్మహత్యలను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వైద్యఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ తెలిపారు. విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ సమక్షంలో అమెరికాకు చెందిన "క్వశ్చన్, పర్స్యువేడ్ రిఫర్ ఇన్స్టిట్యూట్ ఇండియా (క్యూపీఆర్ఐ) సంస్థతో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నిన్న ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వైద్య విద్యార్థుల విషయంలో ఒప్పందం జరగడం దేశంలోనే తొలిసారి అని పేర్కొన్నారు. ఎంబీబీఎస్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థుల్లో మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటోందని వివిధ అధ్యయనాల్లో తేలినట్లు మంత్రి చెప్పారు. అందుకు అనుగుణంగానే ప్రథమ సంవత్సరం విద్యార్థుల్లో మానసిక వికాసం కోసం చర్యలు చేపట్టినట్లు వివరించారు.

---

ఏప్రిల్‌లో ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్(గ్రామీణ)' (వీబీ జీ రామ్ జీ) అమలులోకి రానుందని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ తెలిపింది. రాష్ట్రాల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులతో కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు ఢిల్లీ నుంచి దృశ్య మాధ్యమ సమావేశం నిన్న నిర్వహించారు. మార్చి నెలాఖరు వరకు పాత విధానంలోనే అమలు చేయాలని, ఏప్రిల్ 1 నుంచి 'వీబీ జీ రామ్ జీ' అమలులోకి వస్తుందని వెల్లడించారు.

---

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)గా (వీబీ–జీ రామ్ జీ ) మార్చడాన్ని తిరుపతి జిల్లా వాసులు స్వాగతిస్తున్నారు. ఈ పథకంలోని పని దినాలు 100 రోజులు నుంచి 125 రోజులకు పెంచడం పై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పని దినాలు పెంచడం ద్వారా ఆర్థికంగా లబ్ది పొందుతామని తిరుపతికి చెందిన సుజాత పేర్కొంటూ..

వాయిస్.. 25 సెకన్లు

---

నిర్దేశిత సమయానికి రాజధాని అమరావతి ప్రాంతంలో నిర్మాణాలు పూర్తి చేయాలని పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పి. నారాయణ అధికారులను ఆదేశించారు. అమరావతిలో ఆయన ఈరోజు పర్యటించారు. సీడ్ క్యాపిటల్ ప్రాంతంలోని ప్రభుత్వ భవన నిర్మాణ పనులు, ఆల్ ఇండియా సర్వీసెస్ భవన నిర్మాణ సముదాయాలను మంత్రి పరిశీలించారు. అనంతరం పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

-----------------------------

విజయవాడ బందరు రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిన్న ప్రారంభమైన 36వ విజయవాడ పుస్తక మహోత్సవం కొనసాగుతోంది. ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 8 గంటల 30 నిమిషాల వరకు పుస్తక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సాయంత్రం 5 గంటలకు మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'మనుస్మృతిలో ఏముంది " పుస్త కావిష్కరణ, 5 గంటల 45 నిమిషాలకు సూరపనేని విమల సంస్మరణ సభ, సాయంత్రం 6 గంటలకు 'పాతికేళ్ల ప్రచురణ రంగం' అనే అంశంపై చర్చా గోష్టి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సీనియర్ విభాగాల్లో విద్యార్థులకు సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుంచి రాత్రి 8 గంటల వరకు పద్యాలు, చిత్రలేఖనం పోటీలు జరుగుతాయని నిర్వాహకులు చెప్పారు.

-----------------------------

విజయవాడలో ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించే 'ఆవకాయ... అమరావతి ఉత్సవ్' కు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఆవకాయ్ ఉత్సవాలపై జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, టీమ్‌వర్క్ సంస్థ ప్రతినిధి సయ్యద్ శామ్స్‌తో కలిసి రెవెన్యూ, వీఎంసీ, పోలీస్, పర్యాటకం, వైద్య ఆరోగ్యం తదితర శాఖల అధికారులతో సన్నద్ధతా సమావేశం నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. అమరావతిని సాంస్కృతిక సాహితీ రాజధానిగా తీర్చిదిద్దేందుకు సినిమా, సంస్కృతి, సాహిత్య వైభవాన్ని ఒకేవేదికపైకి తెచ్చే గొప్ప ఉత్సవాలని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వ సంపదకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించేలా ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు

-----------------------------

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలలో దిగువ ట్రోపో ఆవరణంలో వాయువ్య దిశగా, దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలలో ఈశాన్య, తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి లోని భారత వాతావరణం కేంద్రం పేర్కొంది. వీటి ఫలితంగా రాష్ట్రంలోని ఉత్తర కోస్తా, యానాం, దక్షిణ కోస్తా, రాయలసీమలలో ఈరోజు ఒకటి, రెండు చోట్ల దట్టమైన కురిసే అవకాశము వుందని వాతావరణ కేంద్రం అధికారి ఎమ్. వెంకట్రావు తెలియజేస్తూ..

..వాయిస్.. 20 సెకన్లు

=====================